## 96. ప్రయాణము మొదలు పెట్టినపుడు చేయు దుఆ

٢٠٧- «اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، ﴿سُبْحَٰنَ
ٱلَّذِى سَخَّرَ لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُۥ مُقْرِنِينَ ○ وَإِنَّآ إِلَىٰ
رَبِّنَا لَمُنقَلِبُونَ﴾ اللَّهُمَّ إِنَّا نَسْأَلُكَ فِي سَفَرِنَا هَذَا الْبِرَّ
وَالتَّقْوى، وَمِنَ الْعَمَلِ مَا تَرْضَى، اللَّهُمَّ هَوِّنْ
عَلَيْنَا سَفَرَنَا هَذا وَاطْوِ عَنَّا بُعْدَهُ، اللَّهُمَّ أَنْتَ

الصَّاحِبُ فِي السَّفَرِ، وَالْخَلِيفَةُ فِي الأَهْلِ، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ وَعْثَاءِ السَّفَرِ، وَكَآبَةِ الْمَنْظَرِ، وَسُوءِ الْمُنْقَلَبِ، فِي الْمَالِ وَالْأَهْلِ»

**207. అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, సుబ్ హానల్లదీ సఖ్ఖర లనా హాదా వమా కున్నా లహూ ముఖ్రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన, అల్లాహుమ్మ ఇన్నా నస్ అలుక ఫీ సఫరినా హాదల్ బిర్ర వత్తఖ్వా. వ మినల్ అమలి మా తర్ధా. అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫరనా హాదా వత్వి అన్నా బుఅదహ్. అల్లాహుమ్మ అన్తస్ సాహిబు ఫీస్ సఫరి, వల్ ఖలీఫతు ఫిల్ అహ్లి, అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మిన్ వాసాయిస్ సఫరి, వకఆబతిల్ మన్దరి, వసూయిల్ మున్ఖలబి ఫిల్ మాలి వల్ అహ్లి.**

అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, పరమ పరిశుద్ధుడైన అల్లాహ్ ఈ వాహనాన్ని మాకు స్వాధీన పరిచాడు, లేకుంటే మేము దీనిని లొంగదీసుకోలేము, నిశ్చయముగా మేము మా ప్రభువు వైపునకే మరలి పోవలసి ఉన్నది. ఓ అల్లాహ్! ఈ ప్రయాణంలో మంచినీ, దైవభీతిని, మరియు నీవు ఇష్టపడే పనులు చేసే సద్బుద్ధినీ మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము, ఓ అల్లాహ్! ఈ ప్రయాణాన్ని మాకై సులభతరం చేయి మరియు ఈ ప్రయాణపు దూరాన్ని త్వరగా ఛేదించు. ఓ అల్లాహ్! ఈ ప్రయాణంలో నీవే నాకు తోడు. నా కుటుంబానికి నీవే సంరక్షకుడివి, ప్రయాణపు శ్రమా ఇబ్బందుల నుండీ, చెడూ బాధకర దృశ్యాల నుండీ అలాగే నా ఇంటివారిలోనూ, నా సంపదలోనూ నష్టం వాటిల్లే స్థితిలో

తిరిగి రావటం నుండి ఓ అల్లాహ్! నీ శరణు వేడుతున్నాను. (ముస్లిం 2/998)

*ప్రయాణం నుండి ఇంటికి తిరిగి వచ్చునపుడు ఈ దుఆయే చదివి, ఇలా అనాలి.*

«آيِبُونَ، تَائِبُونَ، عَابِدُونَ، لِرَبِّنَا حَامِدُونَ».

**ఆయిబూన తాఇబూన, ఆబిదూన, లిరబ్బినా హామిదూన్** [1]

మేము వాపసు తిరిగి వచ్చేవారము, పశ్చాత్తాప పడేవారము, మా ప్రభువును ఆరాధించేవారము స్తుతించేవారము. (ముస్లిం 2/998)